ఘనంగా రామన్న జన్మదినం

- వాడవాడలా వేడుకలు
- కేక్‌లు కట్‌చేసిన బీఆర్ఎస్ శ్రేణులు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- దవాఖానల్లో రోగులకు పండ్ల పంపిణీ

హుజూరాబాద్‌టౌన్: మొక్క నాటుతున్న ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్, జీవీఆర్

హుజూరాబాద్‌టౌన్,జులై24: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు జన్మదిన వేడుకలు సోమవారం హుజురాబాద్‌లో పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్సీ, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, పార్టీ జిల్లా అధ్యక్షుడు, జీవీఆర్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, బల్దియా చైర్‌పర్సన్ రాధిక పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో మొక్క నాటారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద భారీ కేకును కట్ చేసి పండ్లు పంచి పెట్టారు. అలాగే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సామాజిక కార్యకర్త వర్దినేని రవీందర్‌రావు చౌరస్తాలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం కేసీఆర్ మార్గదర్శకంలో కేటీఆర్ నడుస్తూ రాష్ట్రానికి అనేక పరిశ్రమలను తీసుకొచ్చి తెలంగాణకు అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చారని కొనియాడారు. కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని అభిలషించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, జడ్పీటీసీ పడిదం బక్కారెడ్డి, ఎంపీపీ ఇరుమల్ల రాణి, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, డాక్టర్ ఐలయ్య, విండో చైర్మన్ కొండల్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వొడితెల ప్రణవ్‌బాబు, మహిళా అధ్యక్షురాలు కల్లెపల్లి రమాదేవి, నాయకులు తాళ్లపెల్లి రమేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, చోల్లేటి కిషన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సత్యనారాయణరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జమ్మికుంట, జూలై 24: కేటీఆర్ జన్మదిన వేడుకలను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గం, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానానికి భారీగా తరలివచ్చారు. ముందుగా మైదానంలో మొక్కలు నాటారు. తర్వాత కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. పండ్లు పంచారు.

కేటీఆర్‌పై అభిమానం..

కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు తన అభిమానాన్ని చాటారు. డిగ్రీ కళాశాల మైదానంలో కేటీఆర్ పేరును రాయించారు. ముగ్గులు వేయించారు. అందులో పాలకవర్గం, ప్రజలు, విద్యార్థులు నిలబడ్డారు. బెలూన్లు ఎగురవేశారు. వినూత్నంగా కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జై తెలంగాణ.. జై కేసీఆర్.. జై కేటీఆర్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమాల్లో కేడీసీసీబీ వైస్ చైర్మన్ పింగిళి రమేశ్, కమిషనర్ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వీణవంక: కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

ఇల్లందకుంట జూలై 24: మండల కేంద్రంలో ఎంపీపీ పావనీ వెంకటేశ్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. ఇక్కడ పీఏసీసీ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, సర్పంచులు రఫీఖాన్, రజితావాసుదేవారెడ్డి, వెంకటస్వామి, ఎంపీటీసీలు సంజీవరెడ్డి, ఓదెలు, విజయకుమార్, ఐలయ్య, నాయకులు మధుసూదన్, రాజబాబు, శ్రీనివాస్, రవికుమార్, అభిలాష్‌రెడ్డి, రాజు, జీవన్‌రెడ్డి ఉన్నారు.

సైదాపూర్, జూలై24: మండలకేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లను, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు చంద శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, ఫాక్స్‌డైరక్టర్ బొమ్మగాని రాజు, నాయకులు కూతురు విద్యాసాగర్‌రెడ్డి,గోపగోని నవీన్‌కుమార్, బోనగిరి అనిల్, బోళ్లశ్రీహరీశ్, పైడిపల్లి రవీందర్, వర్నెమోహన్‌రావు, బత్తుల లక్ష్మినారాయణ, పున్నం రామ్మూర్తి నర్సింగ్, సురేశ్ ఉన్నారు.

వీణవంక, జూలై 24:మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రఘుపాల్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో చైర్మన్ తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు నీల కుమారస్వామి, మోరె సారయ్య, బీఆర్ఎస్ నాయకులు చెక్కబండి శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, పత్తి కొండాల్‌రెడ్డి, రామగుండం రాజ్‌కుమార్, గొట్టుముక్కల రవీందర్‌రావు, రాయిశెట్టి సంపత్, కాసర్ల సుధాకర్, మధునయ్య, కర్ర కొండాల్‌రెడ్డి, రామ్‌గోపాల్‌రెడ్డి, గిరిబాబు, శ్రీనివాస్, మోటం సారయ్య, నీల మొండయ్య, గొడుగు రాజు ఉన్నారు.

పండ్లు పంపిణీ చేస్తున్న వర్దినేని రవీందర్‌రావు

ఇల్లందకుంట: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సైదాపూర్: కేక్ కట్ చేసిన తర్వాత నినాదాలు చేస్తున్న నాయకులు

జమ్మికుంట: పండ్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలి

- కలెక్టర్ ఆర్వీ కర్ణన్

హుజూరాబాద్‌టౌన్/ హుజూరాబాద్ రూరల్ జూలై 24: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు హక్కు వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆర్వీ కర్ణన్ సూచించారు. సోమవారం హుజూరాబాద్ మండలం రాజపల్లెలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎం మొబైల్ వాహనం, హుజూరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈవీఎం డెమో కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారానే ఎన్నికలను నిర్వహిస్తారని, ఈ యంత్రాలు కేవలం క్యాలిక్యులేటర్‌తో సమానమైనవేనని, వీటిని వైఫై, బ్లూటూత్ ద్వారా ఆపరేట్ చేయడానికి ఎలాంటి అవకాశం లేదని తెలిపారు. జిల్లాలోని ప్రజలకు కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివిపాట్‌ల గురించి ప్రత్యక్షంగా తెలియ జేయడానికి ప్రతి నియోజకవర్గానికి రెండు మొబైల్ వాహనాలతో పాటు, నియోజకవర్గ కేంద్రంలో ఈవీఎం డెమో కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు వీటిని సందర్శించి ఓటింగ్, ఓటింగ్ పరికరాలను గురించి తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీవో హరిసింగ్, హుజూరాబాద్ తహసీల్దార్ సీహెచ్ కోమల్‌రెడ్డి ఉన్నారు.

ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ కర్ణన్

కరెంట్ షాక్‌తో ఎద్దు మృతి

ఇల్లందకుంట జూలై 24: మండలంలోని పాతర్లపల్లి గ్రామానికి చెందిన చల్లూరి రాములు కు చెందిన ఎద్దు కరెంట్ షాక్‌తో మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రాములు తన రెండు ఎడ్లను మేత కోసం గ్రామ శివారులోకి తీసుకెళ్లాడు. ఈ క్రమంలో పక్కన ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ఎర్త్ లైన్ వైరుకు ఎద్దు తగలడం తో కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు కళేబరం వద్ద రాములు కన్నీటి పర్యంతమయ్యాడు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని వేడుకున్నాడు. కాగా, పలువురు ఆయనను పరామర్శించారు.

గంగారంలో ఇంకుడు గుంతలను పరిశీలిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం, డీపీవో వీరబుచ్చయ్య

పల్లెలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- డీపీవో వీరబుచ్చయ్య
- స్వచ్ఛసర్వేక్షణ్ బృందంతో కలిసి పలు గ్రామాల సందర్శన

వీణవంక, జూలై 24: పల్లెలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఆదర్శంగా నిలుపాలని జిల్లా పంచాయితీ అధికారి వీరబుచ్చయ్య పంచాయతీ పాలకవర్గాలకు సూచించారు. మండలంలోని గంగారం, చల్లూరు, హిమ్మత్‌నగర్ గ్రామాల్లో సోమవారం స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ పరిశీలనలో భాగంగా డీపీవోతో పాటు పరిశీలక బృందం పర్యటించారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయల్లో ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణం, నీటి సదుపాయాలను పరిశీలించారు. గ్రామాలలో నిర్వహిస్తున్నటువంటి పారిశుధ్య కార్యక్రమాలు సెగ్రిగేషన్ షెడ్డు నిర్వహణ, తడి, పొడి చెత్త సేకరణ, కంపోస్టు ఎరువు తయారీ , ప్రజల వ్యక్తి గత శుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలు పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీవో వీరబుచ్చయ్య మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో స్వచ్ఛత పాటించాలని, ఆరోగ్యంగా ఉండాలని, దానికి అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామీణ పరిశీలక బృందం, యూనిసెఫ్ జిల్లా కోఆర్డినేటర్ కిషన్‌స్వామి, ఎంపీడీవో కె.శ్రీనివాస్, ఎంపీవో కె.ప్రభాకర్, సర్పంచ్‌లు పింగిలి కోమాల్‌రెడ్డి, పొదిల జ్యోతి, అంగిడి రాధ, ఎంపీటీసీలు కాసం వీరారెడ్డి, ఎలవేన సవిత, నల్ల మమత, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

జమ్మికుంట, జూలై 24: లారీ బ్రోకర్, యజమాని, ఫైనాన్స్ నిర్వాహకుల వేధింపులు భరించలేక మండలంలోని వెంకటేశ్వర్ల పల్లికి చెందిన వాగదాసు దుర్గ(23)గడ్డి మందుతాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మరణించాడు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన యాకమ్మ-బాబుల కొడుకు దుర్గ. లారీ డ్రైవర్‌గా ఉన్నాడు. ఇటీవల మందమర్రికి చెందిన ఓ బ్రోకర్ సాయంతో లారీని కొన్నాడు. లారీలో సమస్యలు రావడంతో బ్రోకర్, యజమానికి పలుమార్లు చెప్పాడు. చెల్లించిన డబ్బుల్లో కొంత తీసుకొని మిగిలిన డబ్బులు వాపస్ ఇవ్వాలని బతిమిలాడాడు. అందుకు వారు ఒప్పుకోలేదు. అంతేకాకుండా లారీ ఫైనాన్స్‌లో ఉందంటూ లాక్కపోతామని బెదిరించారు. దీంతో మనస్తాపం చెందిన దుర్గ ఈ నెల 5న గడ్డి మందు తాగాడు. కుటుంబ సభ్యులు దుర్గను జమ్మికుంటలో చికిత్స చేయించారు. మెరుగైన చికిత్సకు హైదరాబాద్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. వేధించినవారి ఇంటి వద్దకు న్యాయం కోసం బాధిత కుటుంబ సభ్యులు మృతదేహాన్ని మందమర్రికి తీసుకెళ్లారు. వేధింపుల వల్ల యువకుడు మృతి చెందింది నిజమేనని, ఫిర్యాదు రాగానే కేసు నమోదు చేస్తామని ఏఎస్ఐ రాధాకృష్ణ తెలిపారు.